ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 179 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 6 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## హైదరాబాద్ క్యూర్ పరిధిలోని లబ్ధిదారులకు
# తుది హెచ్చరిక

**అక్టోబరు 9 లోగా డబ్బులు చెల్లించాలని ఆదేశం.. రూ.లక్ష కట్టకపోతే ఇందిరమ్మ ఇల్లు రద్దు**



**హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన లక్ష రూపాయల మొత్తానికి అక్టోబరు 9వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువులోగా డబ్బు చెల్లించని వారి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రద్దు చేస్తామని స్పష్టం చేసింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవిజినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, ఇప్పటివరకు 3,271 మంది (దాదాపు 59.46 శాతం) మాత్రమే తమ చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే స్పందించి, గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అక్టోబరు 9 తర్వాత గడువును పొడిగించే ప్రసక్తే లేదని కమిషనర్ గౌతమ్ తేల్చిచెప్పారు. గడువులోగా చెల్లించడంలో విఫలమైన వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ ఖాళీలను వెయిటింగ్ లిస్టులో ఉన్న సుమారు 35 వేల మంది ..మిగతా 2లో



### ఓటుకు నోటు కేసు...
## సుప్రీంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం)**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్

**ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 బోనస్**

**సింగరేణి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన**

**హైదరాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత ఉదయం)**

దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు కేంద్రం బోనస్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఒక్కో ఉద్యోగికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సింగరేణి భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా సింగరేణి కూడా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయమైనది. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. సింగరేణి బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే కాదు. సింగరేణి పరిశ్రమ మన తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం. లక్షలాది కుటుంబాలకు జీవనాధారం. దేశాభివృద్ధిలో,




తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామి అని అన్నారు. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సింగరేణికి ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ముందస్తు దసరా, దీపావళి సుభాకాంక్షలను కిషన్ రెడ్డి తెలియజేశారు.




## అక్రిడిటేషన్‌పై కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి

**అర్హులైన ప్రతి విలేకరికి కార్డులు మంజూరు చేయాలని డిమాండ్**

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి విలేకరికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. అర్హత కలిగినప్పటికీ పలువురు విలేకరులకు ఇప్పటికీ అక్రిడిటేషన్ కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం జర్నలిస్టుల ప్రతినిధులు కలెక్టర్ కుష్బూ గుప్తాను కలిసి వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్న జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు వృత్తిపరంగా అక్రిడిటేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక సమావేశాలు, ప్రజా సమస్యలపై వార్తా సేకరణలో ఇది ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం తక్షణమే అక్రిడిటేషన్ ఐడీ కార్డులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొని అక్రిడిటేషన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు.

## భూగర్భజల నాణ్యతపై అప్రమత్తత అవసరం: జలమండలి

**ఇటీవల వీడియో/సర్వేలో పరీక్షించినవి భూగర్భజల నమూనాలే..**

**జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన నల్లా నీరు కాదు**

**ప్రాంతాన్నిబట్టి మారుతున్న భూగర్భజల నాణ్యత..లి తాగేముందు పరీక్షించుకోవాలిలి**

**రోజుకు సుమారు 560 ఎం జి డి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్న జలమండలిలి**

**రోజూ సుమారు 5,500 నమూనాల పరీక్షలు..**
**వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు నిరంతర నిఘా**

**మూడు దశల్లో క్లోరినేషన్.. టెయిల్ ఎండ్ వరకు అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు**

**'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్షణ**

**కలుషిత సమస్యలు, లీకేజీల గుర్తింపునకు జిఐఎస్ టెక్నాలజీ.. అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 5 ( ప్రభాత ఉదయం)**

నగరంలో తాగునీటి నాణ్యతకు సంబంధించి ఇటీవల ప్రచారంలోకి వచ్చిన ఒక వీడియో/సర్వేలో పరీక్షించిన నీటి నమూనాలు భూగర్భజల వనరులకు సంబంధించినవేనని, అవి జలమండలి శుద్ధి చేసి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి నమూనాలు కావని జలమండలి స్పష్టం చేసింది. భూగర్భజలాలపై నిర్వహించిన పరీక్షల ఫలితాలను జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన తాగునీటికి అన్వయించడం సరికాదని పేర్కొంది.భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతూ ఉంటుంది. సహజ భౌగోళిక పరిస్థితులు, స్థానిక పరిసరాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో టిడిఎస్, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, నైట్రేట్ తదితర పారామీటర్లు తాగునీటికి నిర్దేశించిన ప్రమాణాలకు భిన్నంగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల బోరు నీరు లేదా ఇతర భూగర్భజలాలను తాగునీటిగా వినియోగించే ముందు వాటి ..మిగతా 2లో



### ఎల్ నినో ఎఫెక్ట్...
## సాగునీరు--విద్యుత్ కొరతతో ఎండిపోయిన వరి పంట

**ఎకరానికి ఎకరమూ నష్టపోయి పశువుల మేతగా మార్చిన రైతు**

**రైతులను వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం, వ్యవసాయ శాఖకు విజ్ఞప్తి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామంలో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ కోతలు మరియు సాగునీటి అవాంతరాల వల్ల వరి పంట ఎండిపోయి రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. కొండాపురం గ్రామానికి చెందిన ,రైతులు తమ వందల ఎకరాల పొలంలో అప్పులు చేసి వరి సాగు చేపట్టారు. అయితే, ఎల్ నినో ప్రభావంతో భానుడి ప్రతాపానికి, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక భూగర్భ జలాలు అట్టడుగుకు చేరుకున్నాయి. దీనికితోడు ర్యాలంపాడు రిజర్వాయర్ పరిధిలోని 104 ప్యాకేజీ కాలువకు (డి-9) వారబందీ విధానంలో నీరు అందించడం, అరకొర విద్యుత్ సరఫరా వల్ల పంటకు సకాలంలో సాగునీరు అందలేదు.ఫలితంగా, చేతికి రావలసిన వరి పంట ఎండిపోవడంతో వేరే దారి లేక సదరు రైతు పంటను పశువుల మేతకు వదిలేశారు. ఇప్పటివరకు ఎకరాకు దాదాపు 30 వేల పెట్టుబడి పెట్టానని, సాగు నీరు అందక కళ్లముందే పంట ఎండిపోతుంటే కన్నీటి పర్యంతమయ్యానని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి కూడా వెనక్కి రాని పరిస్థితి ఏర్పడటంతో అప్పుల భారం పెరిగి కుటుంబ పోషణ తీవ్ర భారంగా మారిందని వాపోయారు.




## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: గద్వాల ఎంపీడీవో డాక్టర్ శైలజ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రభాత ఉదయం):**

మండల పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించుకునేందుకు 'మండల స్థాయి ప్రజావాణి' కార్యక్రమం ఒక సువర్ణ అవకాశమని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గద్వాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) డాక్టర్ శైలజ కోరారు.సోమవారం గద్వాల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక ప్రజల నుంచి రెండు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో గతేడాది ఆగస్టు నెలలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ప్రతి సోమవారం మండల స్థాయి అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.




## గద్వాల నుంచి ఇర్కిచేడు వరకు అర్టీసి బస్సు..

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రభాత ఉదయం):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నుంచి కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామం కేవలం 28 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. ఈ మారుమూల గ్రామానికి ఇప్పటివరకూ బస్సు వసతి లేదు. ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రజలు రాకపోకలు సాగించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు నేటి నుంచి కొండాపురం, వెంకటాపురం, ఇర్కిచేడు, పాగుంట ముసల్ దొడ్డి, ఇర్కిచేడు గ్రామాలకు ఉదయం, సాయంత్రం వేళలో ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఎనిమిదేండ్ల తర్వాత బస్సు రావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రూట్లో ప్రతి రోజూ రెండు ట్రిప్పులు నడిపిస్తుండగా, రూ. 7 వేల వరకు ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

**పోరాటానికి దక్కిన విజయం: కొండాపురం గడ్డపై అడుగుపెట్టిన ఆర్టీసీ బస్సు!**

ఎన్నో ఏళ్ల నిరీక్షణకు, నిరంతర పోరాటాలకు లభించిన విజయమిది. ప్రజా సమస్యలపై వెనకడుగు వేయకుండా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన పోరాటం ఫలితంగా కేటిదొడ్డి మండలం కొండాపురం, ఇర్కిచేడు, వెంకటాపురం, పాగుంట, ముసల్ దొడ్డి గ్రామాలకు గద్వాల ఆర్టీసీ డిపో నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరించబడింది. బీఅర్ఎస్ యువ నాయకుడు గాజుల కృష్ణ రెడ్డి నాయకత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, రైతులు , గ్రామస్థులు కలిసికట్టుగా చేసిన సుదీర్ఘ పోరాటానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం దిగివచ్చి బస్సు సర్వీసును ప్రారంభించాయి.ప్రజాప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు అందించడమే కాకుండా, ఫలితం లేని సమయంలో రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించి అధికారులను నిలదీశారు.పార్టీలు, రాజకీయాల హద్దులు పక్కనపెట్టి కేవలం ప్రాంతీయ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సాగించిన ఈ సుదీర్ఘ ప్రయాణంలో విజయం సాకారం కావడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.




## కేటిదొడ్డిలో వెలవెలబోతున్న 'ప్రజావాణి' సంబరం

**నాలుగు గంటలపాటు ఖాళీగా కూర్చున్న అధికారులు**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రభాత ఉదయం):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరువవుతోంది. ప్రతి సోమవారం కేటిదొడ్డి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి దరఖాస్తుదారులు పెద్దగా హాజరు కాకపోవడంతో అధికారులు గంటల తరబడి ఖాళీగా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. నాలుగు గంటలపాటు ప్రజల కోసం కేటాయించిన సమయంలో ఫిర్యాదులు అందకపోవడంతో అధికారులు తమ విధులను పక్కనపెట్టి నిరీక్షించాల్సి వస్తోంది. సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. అక్టోబర్ 5న నిర్వహించిన ప్రజావాణికి ఒకటే ఫిర్యాదు అందింది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో దీనిపై అవగాహన లేకపోవడం, ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖల వద్దనే పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం వంటి కారణాలతో ప్రజావాణికి హాజరు తగ్గుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫిర్యాదుల మందిరం దరఖాస్తుదారులు లేక వెలవెలబోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాల్సి ఉండగా, ఫిర్యాదుదారులు రాకపోవడంతో సమయం మొత్తం అక్కడే కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగాలంటే ప్రజలకు మరింత అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కార ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## భూగర్భజల నాణ్యతపై అప్రమత్తత అవసరం: జలమండలి

మొదటి పేజీ తరువాయి...

నాణ్యతను పరీక్షించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని జలమండలి సూచించింది.

**రోజుకు సుమారు 560 ఎం జి డి నీటి శుద్ధి:**

జలమండలి వివిధ జలవనరుల నుంచి సేకరిస్తున్న రోజుకు సుమారు 560 ఎం జి డి నీటిని శుద్ధి కేంద్రాల్లో నిర్దేశిత తాగునీటి ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన అనంతరమే వినియోగదారులకు సరఫరా చేస్తోంది. నీటి వనరుల నుంచి శుద్ధి కేంద్రాలు, మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, సర్వీస్ రిజర్వాయర్లు, పంపిణీ వ్యవస్థ మీదుగా వినియోగదారుడి నల్లా వరకు ప్రతి దశలో నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తోంది.

**రోజూ సుమారు 5,500 నమూనాల పరీక్షలు:**

జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ విభాగం, ఓ అండ్ ఎం సిబ్బంది, లైన్‌మెన్లు, థర్డ్ పార్టీ సంస్థల ద్వారా నీటి సరఫరా సమయంలోనే రోజుకు సుమారు 5,500 నీటి నమూనాలపై నాణ్యత పరీక్షలు, పర్యవేక్షణ జరుగుతోంది.

ముఖ్యంగా టెయిల్ ఎండ్ ప్రాంతాలు, మురికివాడలు, లోతట్టు ప్రాంతాలు, కాలుష్యానికి అవకాశం ఉన్న ప్రాంతాలు, సర్వీస్ రిజర్వాయర్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పరీక్షల్లో ప్రతికూల ఫలితం నమోదైతే వెంటనే కారణాలను గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. సమస్య పరిష్కరించిన అనంతరం తిరిగి నమూనాలను పరీక్షించి నీటి నాణ్యతను నిర్ధారిస్తున్నారు.

**ఎన్ ఎ బి ఎల్ గుర్తింపు పొందిన కేంద్ర ప్రయోగశాల:**

తాగునీటి నాణ్యత పర్యవేక్షణ కోసం జలమండలిలో 1992 నుంచి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ విభాగం ప్రత్యేకంగా పనిచేస్తోంది. ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌లో ఎన్ ఎ బి ఎల్ గుర్తింపు పొందిన కేంద్ర ప్రయోగశాలతో పాటు మీరాలం, సికింద్రాబాద్ కంట్రోల్ రూమ్, హైదర్‌నగర్, సాహెబ్‌నగర్, రాజంపేట, పెద్దాపూర్ ప్రాంతాల్లో ప్రత్యేక ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి.

తాగునీటిలో పి హెచ్, రంగు, వాసన, టర్బిడిటీ, ఆల్కలినిటీ, హార్డ్‌నెస్, టీడీఎస్, నైట్రేట్, ఫ్లోరైడ్, క్లోరైడ్, సల్ఫేట్, ఐరన్, మాంగనీస్, అవశేష క్లోరిన్ తదితర భౌతిక--రసాయన పారామీటర్లను ఐఎస్ 10500:2012 ప్రమాణాలకు అనుగుణంగా పరీక్షిస్తున్నారు. టోటల్ కోలిఫామ్, ఈ-కోలి వంటి బ్యాక్టీరియా ఉనికిని గుర్తించేందుకు బ్యాక్టీరియాలజికల్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

**మూడు దశల్లో క్లోరినేషన్:**

తాగునీటి భద్రతలో కీలకమైన క్లోరినేషన్ ప్రక్రియను జలమండలి మూడు దశల్లో నిర్వహిస్తోంది. ముడి నీరు శుద్ధి కేంద్రానికి చేరినప్పుడు ప్రీ-క్లోరినేషన్, శుద్ధి అనంతరం పోస్ట్-క్లోరినేషన్, సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ చేపడుతోంది.నీటి శుద్ధి కేంద్రాలు, ప్రధాన జలాశయాలు, సర్వీస్, పంపిణీ రిజర్వాయర్ల వద్ద సుమారు 330 క్లోరినేషన్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. తద్వారా పంపిణీ వ్యవస్థ చివరి ప్రాంతాలైన టెయిల్ ఎండ్ వరకు అవసరమైన స్థాయిలో అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్షణ:**

నీటి నాణ్యత పరీక్షల్లో పారదర్శకత, వేగం పెంచేందుకు జలమండలి 'నాణ్యత' మొబైల్ యాప్ను వినియోగిస్తోంది. క్యూ ఏ టి శాంపిల్ టేకర్లు, ఓ అండ్ ఎం సిబ్బంది క్షేత్రస్థాయిలో నిర్వహించే అవశేష క్లోరిన్ పరీక్షల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో నీటి నాణ్యత పరిస్థితిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షించి, సమస్య గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి చర్యలు చేపట్టేందుకు వీలవుతోంది.

**కలుషిత సమస్యల గుర్తింపునకు 10 ప్రత్యేక బృందాలు:**

గృహ నల్లా కనెక్షన్లు దెబ్బతినడం, స్థానిక బ్రాంచ్ పైప్‌లైన్లలో లీకేజీలు, రహదారి నిర్మాణం, కేబుల్, పైప్‌లైన్ తదితర అభివృద్ధి పనుల సమయంలో పైప్‌లైన్లు దెబ్బతినడం వంటి కారణాలతో కొన్ని సందర్భాల్లో పంపిణీ వ్యవస్థలో స్థానికంగా కలుషిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

ఇలాంటి సమస్యలను సత్వరమే గుర్తించి నిర్దేశిత ఎస్ ఎల్ ఏ గడువులో పరిష్కరించేందుకు సోలినాస్ ఏజెన్సీ ద్వారా అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలను జలమండలి ఏర్పాటు చేసింది. జిఐఎస్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ బృందాలు పైప్‌లైన్ లీకేజీలు, కలుషితానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తున్నాయి. సమస్య పరిష్కరించిన అనంతరం తిరిగి నీటి నమూనాలను పరీక్షించి నాణ్యతను నిర్ధారిస్తున్నారు.

శుద్ధి చేసిన నీటికి ప్రాధాన్యం ఇవ్వాలి.. వృథా చేయొద్దు: ఎండీ అశోక్ రెడ్డి

భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతుందని, అందువల్ల బోరు నీటిని నేరుగా తాగునీటిగా వినియోగించే ముందు దాని నాణ్యతను పరీక్షించుకోవాలని జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి సూచించారు.ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే జలమండలి ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. వివిధ జలవనరుల నుంచి సేకరిస్తున్న రోజుకు సుమారు 560 ఎం జి డి నీటిని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన అనంతరమే సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. నీటి వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు ప్రతి దశలో నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, సమస్య గుర్తిస్తే తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి తిరిగి నమూనాలను పరీక్షించి నాణ్యతను నిర్ధారిస్తున్నామని వివరించారు. తాగునీటి నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.జలమండలి ఎంతో వ్యయప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల్లోని జలవనరుల నుంచి నీటిని నగరానికి తరలించి, శుద్ధి చేసి ప్రజలకు అందిస్తోందని ఎండీ తెలిపారు. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఇలా శుద్ధి చేసి సరఫరా చేస్తున్న విలువైన తాగునీటిని వృథా చేయకుండా ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నీటి బొట్టును బాధ్యతగా వినియోగించి, అందరికీ సమానంగా నీరు అందేలా జలమండలికి సహకరించాలని కోరారు.



## హైదరాబాద్ క్యూర్ పరిధిలోని లబ్ధిదారులకు తుది హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి...

అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయిస్తామన్నారు. రాబోయే నెలల్లో లాటరీ పద్ధతిలో ఈ కేటాయింపులు ఉంటాయని ఆయన వివరించారు. అయితే, ప్రభుత్వం ఆన్‌లైన్‌లో డబ్బు చెల్లించాలని చెబుతుండటంతో, ఆ పద్ధతి తెలియని పలువురు లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పథకం, కేటాయింపు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం లబ్ధిదారులు తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని లేదా హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ 040-24603572లో సంప్రదించాలని అధికారులు సూచించారు.

కేటాయింపుదారులకు వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం పంపుతున్నట్లు వారు తెలిపారు.




## క్రమశిక్షణే పునాది:

**చెనుగొనిపల్లి విద్యార్థిని సోనికి రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల అభినందనలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

గద్వాల మండలం చెనుగొనిపల్లి జెడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థిని సోనికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ అభినందనలు తెలియజేశారు. సమయపాలన, 100% హాజరు, అభ్యసన సామర్థ్యాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ సోమవారం పాఠశాల ప్రార్థనా సమావేశంలో సంచాలకుల ప్రశంసాపత్రాన్ని ఉపాధ్యాయులు ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం ఉమాదేవి మాట్లాడుతూ.. జాతీయ స్థాయి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన వారిలో సోని ఒకరిగా నిలవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రావు, వెంకటేష్, అయూబ్, రాజేశ్వరి, రాధమ్మ, సాఫియా మరియు విద్యార్థులు పాల్గొని సోనిని అభినందించారు.

## అనుమతి లేని గదుల కూల్చివేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5( ప్రభాత ఉదయం)**



గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనుమతులు లేవు అని తెలిసి కూడా, మంచి స్థితిలో ఉన్న అదనపు తరగతి గదులను కూల్చివేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గట్టు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో ప్రధాన గేటుకు కుడివైపు ఉన్న పాత కట్టడానికే అధికారులు కూల్చివేతకు అనుమతి ఇచ్చారని, కానీ కాంట్రాక్టర్ తన స్వలాభం కోసం ఎడమవైపు ఉన్న మంచి మూడు అదనపు గదులను కూడా ధ్వంసం చేశారని వారు తెలిపారు. దీనివల్ల ప్రస్తుతం విద్యార్థులు చెట్ల కింద చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై గతంలో జులై 17న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ, మండల విద్యాశాఖాధికారి సమర్పించిన నివేదికలో అనుమతి పొందిన బిల్డింగ్ వివరాలు మాత్రమే పొందుపరిచి, అక్రమంగా కూల్చిన అదనపు గదుల వ్యవహారాన్ని పక్కన పెట్టారని ఆరోపించారు.వెంటనే బాధ్యుడైన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని, విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా అదనపు గదులు మంజూరు చేయాలని గట్టు ఉపసర్పంచ్ అంజనమ్మ,వార్డు సభ్యులు కురువతాయప్ప, జక్కల్‌ముని,గాజుల సంతోష్,కంగారు తిమ్మప్ప, నర్సింహులు,రేణమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే మొక్క... వేల పుష్పాలు!

**తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో సీరోపీజియా జన్సియా అద్భుతం**

**జడ్చర్ల,అక్టోబర్ 5( ప్రభాత ఉదయం)**



స్థానిక డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ), జడ్చర్లలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్ కాక్టస్ హౌస్‌లో మొక్క వేల సంఖ్యలో పుష్పాలతో కనువిందు చేస్తోంది. ఒకే మొక్కపై సుమారు 2 వేల వరకు పుష్పాలు వికసించడం విశేషం.గత ఏడాది మేలో మహబూబ్‌నగర్ శివారు నుంచి చిన్న మొక్కను సేకరించి కాక్టస్ హౌస్‌లో నాటారు. ఇసుక, ఎర్రమట్టిని 3:1 నిష్పత్తిలో, స్వల్పంగా కోకోపీట్ కలిపి పెంచారు. ప్రస్తుతం మొక్క హౌస్ అంతటా విస్తరించింది.తక్కువ నీటి వినియోగం, తేమ తగ్గడం వల్ల ఏర్పడే స్వల్ప నీటి ఒత్తిడి, మట్టిలో తక్కువ నైట్రోజన్ అధిక పుష్పోత్పత్తికి కారణమై ఉండవచ్చని గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య తెలిపారు. అయితే దీనిని శాస్త్రీయంగా నిర్ధారించేందుకు మరిన్ని పరిశీలనలు అవసరమన్నారు.అరుదైన మొక్కలను సంరక్షిస్తూ వాటి పెరుగుదల, పుష్పోత్పత్తిపై విద్యార్థులకు ప్రత్యక్ష అధ్యయన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మొక్కను పరిశీలించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీ. సుకన్య డాక్టర్ సదాశివయ్యను, విద్యార్థులను అభినందించారు.

## పెద్ద చింతరేవులలో పట్టపగలే చోరీ

**బైక్ వదిలేసి పరారైన దొంగ!**

**2 తులాల బంగారం, 90వేల నగదు మాయం**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05(ప్రభాత ఉదయం):**



ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో సోమవారం పట్టపగలే చోరి జరిగింది. ఈ ఘటనలో సుమారు 2తులాల బంగారు ఆభరణాలు, రూ. 90 వేల నగదు అపహరణకు గురైంది. అయితే నిందితుడు వెంట తెచ్చుకున్న బైక్ ను అక్కడే వదిలేసి పరారయ్యాడు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధరూర్‌మండలం పెద్దచింతరేవుల గ్రామానికి చెందిన తంబళి జయమ్మ వ్యక్తిగత పనుల మీద మూడు రోజుల క్రితం రాయచూర్ కు వెళ్లింది. సోమవారం ఉదయం ఆమె కుమారులు మల్లికార్జున్, మహదేవ్ లు ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్లారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన మల్లికార్జున్ ఇంటి గేటు ఓపెన్ ఉండడంతో లోపలికి వెళ్తున్న క్రమంలో గమనించిన నిందితుడు ఇంట్లో నుంచి బయటకు వచ్చి గోడ దూకి పరారయ్యాడు. దీంతో దొంగను వెంబడించడంతో అక్కడ నుంచి పరారయ్యాడు.



నిందితుడు తన వెంట తెచ్చుకున్న బైక్ ను అక్కడే వదిలేసి పరారయ్యాడు. మల్లికార్జున్ ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉన్నసుమారు రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.90,000 నగదును ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో సమాచారం అందుకున్న ధరూర్ ఎస్ఐ నందీకర్ సంఘటనా స్థలానికి చేరుకుని, క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ సాయంతో కీలక ఆధారాలు సేకరించారు.నిందితుడు వదిలివెళ్లిన బైక్ రిజిస్ట్రేషన్ వివరాలు మరియు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ (జజుం) కెమెరా విజువల్స్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రక్రియను ముమ్మరం చేశారు.త్వరలోనే నిందితుడిని పట్టుకుని, అపహరణకు గురైన బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకుంటామని ధరూర్ ఎస్ఐ నందీకర్ వెల్లడించారు.

# రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు మరో వినూత్న కార్యక్రమంతో క్షేత్రస్థాయిలోకి అగ్రి వర్సిటీ శాస్త్రవేత్తలు

### ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**బుద్వేల్, అక్టోబరు 5 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరో వినూత్న కార్యక్రమాన్ని చేపడుతోంది. విశ్వవిద్యాలయ పరిశోధనా వ్యవస్థ లలో అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా ఇన్నోవేషన్ టు ఇంపాక్ట్ అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రబీ సీజన్ నుంచి రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించినట్లు ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య సోమవారం వెల్లడించారు. సాగులో సాంకేతిక అంతరాలను తగ్గించి తద్వారా పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, దిగుబడి అంతరాలను తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం అనే ప్రత్యేక లక్ష్యాలతో ఈ ప్రాజెక్టు ని ఈ రబీ సీజన్ నుంచి అమలు చేయనున్నట్లు జానయ్య వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, ముఖ్యంగా పప్పుధాన్యాలు మరియు నూనెగింజల పంటల్లో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన అమలు లోటు , దిగుబడి అంతరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రంలోని పంటల వైవిధ్యీకరణకు అనువైన 12 కేంద్రాలు పాలెం, తాండూర్, మధిర, వరంగల్, కంపా సాగర్, రుద్రూరు, ఆదిలాబాద్, జగిత్యాల,తోర్నాల, కరీంనగర్, బసంత్ పూర్, కూనారం లలో అమలు చేయనున్నట్లు జానయ్య తెలిపారు.ప్రతి కేంద్రం లోనూ నలుగురు శాస్త్రవేత్తలతో కూడిన ఒక కార్యక్రమ అమలు బృందం ఉంటుందన్నారు. ఆ కేంద్రం పరిధిలోని నాలుగు గ్రామాలను ఎంపిక చేసి, ప్రతి గ్రామం నుంచి 20--25 మంది ప్రగతిశీల రైతులను గుర్తించి, వారికి అనువైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల ప్యాకేజీని అందుబాటులోకి తీసుకురానున్నట్లు అయన పేర్కొన్నారు. పంటల వారీగా అనువైన ఆధునిక వంగడాలు, మెరుగైన పంట ఉత్పత్తి మరియు సస్యరక్షణ చర్యలు, సాంకేతికతలను ఎంపిక చేసిన గ్రామాలు మరియు రైతుల వద్ద అమలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా, నిరంతరం పర్యవేక్షిస్తూ ఈ సాంకేతికతలను రైతులకు అందించనున్నారని జానయ్య తెలిపారు. ఈ ప్రాజెక్టును రెండు సంవత్సరాల పాటు నిరంతరంగా అమలు చేయనున్నామని తద్వారా సాంకేతికతల ప్యాకేజీని రైతుల పొలాల్లో అమలు చేసి, సీజన్ లేదా సంవత్సరం ముగిసే సమయానికి వాటి ప్రభావాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించనున్నామని జానయ్య వివరించారు దీనివల్ల ఇతర రైతులు కూడా ఈ సాంకేతికతలను అనుసరించేందుకు ప్రోత్సాహం లభించి, దిగుబడులు మరియు రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆశిస్తున్న ప్రధాన ఫలితాలు..



.సాంకేతిక పరిజ్ఞాన అమలు లో ఉన్న అంతరాలను పూడ్చడం.

.దిగుబడి అంతరాలను తగ్గించడం.

.రైతుల ఆదాయాన్ని పెంచడం.

నేల మరియు నీటి నాణ్యతను మెరుగుపరచడం.

పప్పుధాన్యాలు మరియు నూనెగింజల లభ్యతను పెంచడం.

.పప్పుధాన్యాలు మరియు నూనెగింజల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం.

ఈ కొత్త కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఖేత్ బచావో కార్యక్రమం లో భాగం గా అక్టోబర్ 18- 31 తేదీల మధ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పైన పేర్కొన్న 12 కేంద్రాల్లో ఒక చోట అధికారికంగా ప్రారంభించనున్నారని జానయ్య ప్రకటించారు.

ఈ వినూత్న కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి , ఇతర ఐ సీ ఏ ఆర్ సంస్థలు, ఇక్రిశాట్ , రాష్ట్ర వ్యవసాయ , ఉద్యానవన శాఖల సహకారం, మద్దతుని విశ్వ విద్యాలయం తీసుకోనుందని ఆయన తెలిపారు.అలాగే ఈ వినూత్న కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి సామర్థ్యం ఉన్న ప్రైవేట్ పరిశ్రమల సహకారాన్ని కూడా పొందాలని విశ్వవిద్యాలయం యోచిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సుమారు 25 కోట్ల రూపాయల నిధుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర ప్రాజెక్టు ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు జానయ్య వివరించారు.



కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి వెంకట స్వామి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య. కేంద్ర మంత్రి గా వెంకట స్వామి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు

- బుద్వేల్ , ప్రభాత ఉదయం.



కేంద్ర మంత్రి జి వెంకట స్వామి కి నివాళులు



కాటేదాన్ శాంతి నగర్ వద్ద రోడ్డు మీద నిలుచున్న మురుగు నీరు. రాకపోకలకు ఇబ్బంది గా మారింది. పక్కనే స్కూల్ ఉండటం తో ప్రతి రోజూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు, దుకాణ దారులు అవస్థలు పడుతున్నారు. - బుద్వేల్, ప్రభాత ఉదయం.



# బొల్లారంలోని పాఠశాలలో ఆధ్వర్యంలో ఘనంగా 'వ్యసనముక్తి' అవగాహన ర్యాలీ

### హోరెత్తిన విద్యార్థుల నినాదాలు

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు

**పటాన్ చెరు, అక్టోబర్ 5(ప్రభాత ఉదయం):**

యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని పిలుపునిస్తూ బొల్లారంలో నిర్వహించిన 'వ్యసనముక్తి అవగాహన ర్యాలీ' ఘనంగా సాగింది. యువ సేవా సంఘ్, సంత్ శ్రీ ఆశారామ్‌జీ బాపూ ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో, శ్రీ వాగ్దేవి హై స్కూల్ , గ్లోరియస్ స్కూల్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ఉదయ్ భాస్కర్ రెడ్డి, సింహాచలం, డాక్టర్ బికాష్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చిన్న వయస్సు నుంచే మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై వారికి అవగాహన కల్పించడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్లోరియస్ పాఠశాల నిర్వాహకులు సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు ధూమపానం, మద్యం, గుట్కా, పొగాకు వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, తమ కుటుంబాల్లోనూ, సమాజంలోనూ మార్పు తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని బొల్లారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. "వ్యసనాలకు దూరంగా ఉండండి", "ధూమపానం వీడండి -- ప్రాణాలు కాపాడుకోండి", "గుట్కా, పొగాకు వద్దు" అంటూ చేసిన నినాదాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆర్టీసీ ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడుతున్న ముదిరాజ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

# ఆర్టీసీ ఎన్నికలలో బాణం గుర్తు పై ఓటు వేయాలి

**బుద్వేల్, అక్టోబరు 5(ప్రభాత ఉదయం) :**

ఈ నెల 9వ తేదీన ఆర్టీసీ లో గుర్తింపు యూనియన్ కోసం జరుగనున్న ఎన్నికలలో తెలంగాణ మజూర్ యూనియన్ (ఎ) బలపరిచిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యుయు) ను గెలిపించాలని ముదిరాజ్ కార్పోరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టీడబ్ల్యుయు రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో గౌరవ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి లు కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న టీడబ్ల్యుయు సంఘాన్ని భారీ మెజారిటీ తో గెలిపిస్తే ఆర్టీసీ ఉద్యోగుల కు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు పూర్తి చేసుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. టీడబ్ల్యుయు సీనియర్ నాయకులు ఎద్దుల ప్రభాకర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో అధ్యక్షులు కె అంజయ్య, కార్యదర్శి జీకె రెడ్డి, ఆది విష్ణు, లక్ష్మణ్ లు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో లో 585 ఓట్లు ఉన్నాయని, ప్రతి ఒక్కరు డిపో లో గుర్తింపు కోసం, రాష్ట్రంలో గుర్తింపు కోసం రెండేసీ ఓట్లు వేయాలని, ఆ రెండు ఓట్లు బాణం గుర్తుపై వేయాలన్నారు. టీడబ్ల్యుయు సంఘానికి ఎన్టీడబ్ల్యుఎఫ్, ఐఎన్టీయుసీ, బీకేయు సంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. టీఎంయు (ఎ) సంఘం నాయకులు అశ్వత్థామ రెడ్డి, ఎం రాజిరెడ్డి లను బలపరిచి గెలిపించుకున్నట్లయితే మన హక్కులన్ని సాదించుకోగలుగుతామన్నారు. 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి పోలింగ్ లో పాల్గొని బాణం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో వేముల వేముల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు




లక్ష రూపాయలు లంచం గా తీసుకున్న సంఘటన లో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన రంగారెడ్డి జిల్లా డీ ఎం హెచ్ ఓ డాక్టర్ డి స్వర్ణ కుమారి, హెల్త్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్, ప్రైవేటు డ్రైవర్ మద్దూరి క్రిష్ణయ్య

# రూ. లక్ష లంచంగా తీసుకుంటు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ ఓ డాక్టర్ డి స్వర్ణ కుమారి

**బుద్వేల్, అక్టోబరు 5 (ప్రభాత ఉదయం):**

ఫిజియోథెరఫీ ఆసుపత్రి నిర్వాహకుని నుంచి లంచంగా లక్షరూపాయలు తీసుకుంటున్న సంఘటన లో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ డి స్వర్ణ కుమారి తో పాటు డబ్బులు తీసుకోవడంలో ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని ఏసీబీ అధికారులు సోమవారం వలపన్ని పట్టుకున్నారు. వివరాలను హైదరాబాద్ జిల్లా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు. మలక్పేట్ లో అనుమతి లేకుండ నిర్వహిస్తున్న ఫిజియోథెరఫీ ఆసుపత్రిని ఇటీవల రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ సీజ్ చేశారు. అనుమతులు తీసుకోకుండ నిర్వహిస్తున్నారని కారణం చె ప్పారు. దీంతో మూడు రోజుల క్రితం సదరు ఫిజియోథెరఫీ ఆసుపత్రి డాక్టర్ రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ డి స్వర్ణ కుమారి ని సంప్రదించగా తిరిగి ఫిజియోథెరఫీ ఆసుపత్రి ని తెరవాలంటే రూ. 2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికి అతను ఒప్పుకోవడంతో గత శనివారం ఫిజియోథెరఫీ ఆసుపత్రిని తెరవడానికి అనుమతి ఇచ్చారు. అందుకు సంబందించి రూ.2లక్షలు ఇవ్వాలని అతనికి ఫోన్ ద్వారా అడిగారు. దీంతో సదరు ఫిజియోథెరఫీ ఆసుపత్రి డాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన ల మేరకు సోమవారం ఫిజియోథెరఫీ ఆసుపత్రి డాక్టర్ లక్ష రూపాయలు తీసుకుని శివరాంపల్లి లోని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం కు వచ్చాడు. ఆ సమయంలో డీఎంహెచ్ఐ డాక్టర్ డి స్వర్ణ కుమారి జిల్లా లో ప్రజా వాణి కార్యక్రమంలో ఉంది. సదరు డాక్టర్ కార్యాలయం లో ఉన్న హెల్త్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్ ను సంప్రదించాడు. ఆయన డీఎంహెచ్ తో ఫోన్ లో మాట్లాడి లక్ష రూపాయలు తీసుకున్నాడు. ఆ తర్వాత ఫిజియోథెరఫీ ఆసుపత్రి తెరవడానికి రూ. 3500లు డీడీ కట్టి తీసుకురమ్మని చెప్పాడు. డాక్టర్ దగ్గర లంచంగా తీసుకున్న లక్ష రూపాయలను డీఎంహెచ్ఐ కార్యాలయంలో ప్రైవేటు డ్రైవర్గా పనిచేస్తున్న మద్దూరి క్రిష్ణయ్య కు ఇవ్వగా ఆయన కారు లో పెట్టడానికి తీసుకువెళుతుండగా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ బృందం పట్టుకుంది. డీఎంహెచి డాక్టర్ డి స్వరకుమారి ఫోన్ లో మాట్లాడి డబ్బులు డిమాండ్ చేసిన రికార్డులన్ని పరిశీలించిన అనంతరం ఆమె ను శివరాంపల్లి లోని డిఎంహెచ్ఐ కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు. అబ్దుల్లాపూర్ మెట్ లోని డీఎంహెచి డాక్టర్ డి స్వర్ణ కుమారి నివాసంలోను ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అనండీఎంహెచ్ తో పాటు హెల్త్ ఇన్స్పెక్టర్, ప్రైవేటు డ్రైవర్లను నాంపల్లి కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# రాజేంద్రనగర్‌లో రూ.91లక్షలతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన..

### మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**బుద్వేల్,అక్టోబర్5 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ.91లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ పనుల్లో భాగంగా మ్యాక్ క్యాబిల్ అపార్ట్‌మెంట్స్ నుంచి జనచైతన్య కాలనీ ఫేజ్-1లోని ప్లాట్ నంబర్ 51,రోడ్ నంబర్ 4 వరకు 300 మిల్లీమీటర్ల వ్యాసంతో నూతన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మించనున్నారు.ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించనుందని అధికారులు తెలిపారు.నూతన పైప్‌లైన్ ద్వారా మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుపడి స్థానికులకు ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ నియోజకవర్గాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తామని,చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.డివిజన్లలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని,డ్రైనేజీ,తాగునీరు, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు పేర్కొన్నారు.అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సానిక నాయకులు,స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మురుగునీరు,తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



చింతల్ మెట్ హస్తాల వీరన్న గుట్ట వద్ద ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, అధికారులు , నాయకులు

# దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### చింతల్‌మెట్ వీరభద్రస్వామి ఆలయంలో అక్రమ నిర్మాణాల పరిశీలన..

### అక్రమ కట్టడాలపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశం..

**బుద్వేల్,అక్టోబర్5(ప్రభాత ఉదయం)**

చింతల్‌మెట్‌లోని శ్రీఆస్థాన వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన అక్రమ నిర్మాణాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మంగళవారం ఉదయం 10గంటలకు స్వయంగా పరిశీలించారు.ఆలయ పరిధిలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... దేవాలయ భూములు,ఆస్తులను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఆలయ పరిధిలో జరిగినట్లు ఫిర్యాదులు వచ్చిన అక్రమ నిర్మాణాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి,అక్రమ నిర్మాణాలను నిలువరించడంతో పాటు బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దేవాలయ పవిత్రతను,దేవాదాయ శాఖకు సంబంధించిన ఆస్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఆలయ భూములు,ఆస్తుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటు ఆర్డీవో,తహసిల్దార్ బొమ్మ రాములు,సంబంధించిన ప్రభుత్వ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు వై.శ్రీధర్,బొక్క బాల్‌రెడ్డి,పోరెడ్డి ధర్మారెడ్డిసామ ఇంద్రపాల్ రెడ్డి,పడమటి శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.




# డాక్టర్ ఎన్ పి రవి కుమార్ ను సన్మానిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం నాయకులు

అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ లైబ్రేరియన్స్, డాక్యుమెంటలిస్ట్స్ ఆఫ్ ఇండియా (అల్లాడి) సెక్రటరీగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గ్రంథపాలకుడు డా. ఎన్.పి. రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోష కరణమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం డాక్టర్ ఎన్ పి రవి కుమార్ ను సన్మానించారు. సన్మానించిన వారిలో నాయకులు ఎస్ జయరాం, జి పరమేశ్, సులోచన, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం):**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కరీంనగర్ శాఖ పదాధికారుల ఆఫీస్ బేరర్ల ఎన్నికలు సోమవారం రోజున ఐ ఆర్ సి ఎస్ కార్యాలయములో నిర్వహించడం జరిగినదని, అక్టోబర్, 04న పాలకవర్గ సభ్యుల స్థానముల ఎన్నికలు జరిగినవని, (15) మంది సభ్యులు పోటీ ద్వారా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారము , ఐ ఆర్ సి ఎస్ కార్యాలయములో ఆఫీస్ బేరర్ల ఎన్నికలు నిర్వహించగా సంగెం లక్ష్మన్ రావు, చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, వైస్ చైర్మన్ గా వి. రాధ కృష్ణ రెడ్డి, కోశాధికారిగా గోనె శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ మెంబర్ గా కె. మహేశ్వర్ ఎన్నికల అధికారి ఎస్. రామానుజాచార్య తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా మేనేజింగ్ కమిటీకి నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా పూర్తి శాస్త్రీయ పద్ధతిలో ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ గారి సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన



కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్గా పెండ్యాల కేశవరెడ్డి చైర్మన్గా సంగెం లక్ష్మణరావు, వైస్ చైర్మన్గా రాధాకృష్ణారెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్గా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్, ఎన్నికయ్యారు.అదేవిధంగా డైరెక్టర్లుగా రాగి శ్రీనివాస్, రాజిరెడ్డి, కాన్పర్తి మనోహర్ రావు, యూత్ కోఆర్డినేటర్గా మొగలోజు రాకేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా కరీంనగర్ జిల్లాలో మానవతా సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు, రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.సమాజంలోని ప్రతి వర్గానికి రెడ్ క్రాస్ సేవలు మరింత చేరువయ్యేలా సమన్వయంతో పనిచేస్తామని, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్ పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాయకులు సత్యనారాయణ అస్గర్ అలీ అజయ్ కుమార్ రాజశేఖర్ రెడ్డి జాడ కమలాకర్ రగోతం రెడ్డి పలువురు రెడ్ క్రాస్ సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ బద్రేశ్ లయన్ శ్రీనివాస్అభినందనలు తెలిపారు.



## విద్యా రంగానికి పెద్దపీట:

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**బొల్లారంలో సుమారు రూ. 21.65 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**పటాన్ చెరు, అక్టోబర్ 5( ప్రభాత ఉదయం):**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను ఆయన సోమవారం ఘనంగా ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. ముందుగా డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో రూ.19.10 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం రూ.90 లక్షల 'క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్స్' నిధులతో ఆదర్శ బాలికల పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల పనులకు శంకుస్థాపన నిర్వహించారు.అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రూ.1.65 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించి విద్యార్థినులకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ఆధునిక వసతులతో కూడిన భవనాలను నిర్మించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వి. హనుమంత్ రెడ్డి, వి. బీరప్ప యాదవ్, శైలజ పుండరీకం, మన్నే సతీష్ ముదిరాజ్, వట్టిపల్లి శ్రీకాంత్ యాదవ్, ప్రభు, మాజీ ఎంపీటీసీ అరూర్ రత్నం, మాజీ వార్డు సభ్యులు కృష్ణ యాదవ్, సంతోష్ రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ పార్టీ బొల్లారం మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం, బీసీ అధ్యక్షుడు శ్రీశైలం, ఎస్సీ అధ్యక్షుడు మైలారం శ్రీనివాస్ , పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ పోస్టులు విడుదల

**కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ నియామకం**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన నూతన పోస్టులు విడుదలైన సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ సోమవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్‌లో నియామక పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ నూతనంగా నియమితులైన మట్టే ప్రసన్న కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తూ పార్టీకి మరింత సేవలందించాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## టిఎంయు(ఏ) ఐ ఎన్ టి యు సి బలపరిచిన టిడబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం

**కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా**

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్‌పల్లి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

టిఎంయు(ఏ) ఐ ఎన్ టి యు సి బలపరిచిన టిడబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం కూకట్ పల్లి బస్ డిపో వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్-ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై కార్మికులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, టిడబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్లను మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న యూనియన్ నాయకత్వాన్ని అభినందించిన బండి రమేష్, రాబోయే యూనియన్ ఎన్నికల సన్నాహాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోల్ల నాగిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పుష్ప రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డీసీసీ వైస్-ప్రెసిడెంట్ రాఘవేంద్రరావు, టీఎండబ్ల్యూ వ్యవస్థాపకులు ఈ. ఆస్వాదమరెడ్డి, టిడబ్ల్యూ యు అధ్యక్షులు మొగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బస్ డిపో పర్సన్స్ యూనియన్ నాయకులు, బస్ డిపో నాయకులు, కార్మికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## యువత రాజకీయాల్లోకి రావాలి:

**సాదుల పవన్ కుమార్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి(నంగునూరు) సెప్టెంబర్ 05(ప్రభాత ఉదయం)**

యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని సిద్దిపేట జిల్లా యూవజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. మండల, గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లాలో యువజన కాంగ్రెస్ నిర్మాణాన్ని పూర్తి చేసి, మండలాల వారీగా బలమైన నాయకత్వాన్ని తయారు చేయాలని చెప్పారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సాదుల పవన్ కుమార్ సూచించారు.యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ వాహబ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యంగా యువత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ చైర్మన్ రాశిద్, ఆత్మా కమిటీ జిల్లా డైరెక్టర్ అజ్మత్, జిల్లా మైనారిటీ నాయకులు ఆతిఫ్, యువజన నాయకులు మంగళారపు వెంకటేష్, సిద్రం బాను,సాయికుమార్,మహేష్ ,అఖిల్,నవీన్, రాజు, విగ్నేష్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## షెడ్యూల్ కంటే ముందుగానే కృష్ణా ఫేజ్-II పనులు పూర్తి చేసే దిశగా జలమండలి

**45 ప్రాంతాల్లో ఎయిర్ వాల్వ్ టీస్ మార్పిడి పనులు**

**కుర్మేడ్ వద్ద స్కవర్ వాల్వ్ లీకేజీ నివారణ పని కొనసాగుతోంది**

**రాత్రి 9 గంటలకల్లా పనులు పూర్తి.. 10 గంటల నుంచి పైప్‌లైన్ ఛార్జింగ్**

**మంగళవారం ఉదయం 10 గంటల వరకు నీటి సరఫరా పునరుద్ధరణకు అవకాశం**

**హైదరాబాద్, అక్టోబర్ 5(ప్రభాత ఉదయం)**

కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఫేజ్--××లో భాగంగా నాసర్లపల్లి నుంచి గోడకొండ్ల వరకు ఉన్న 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌పై చేపట్టిన షట్‌డౌన్ పనులు తుది దశకు చేరుకున్నాయి.ఇందులో 45 ప్రాంతాల్లో ఎయిర్ వాల్వ్ టీస్ మార్పిడి, కుర్మేడ్ గ్రామం వద్ద స్కవర్ వాల్వ్ లీకేజీ నివారణ పనులు చేపట్టారు. ప్రస్తుతం మిగిలిన పనులు కొనసాగుతున్నాయి.అన్ని పనులను సోమవారం రాత్రి 9 గంటలకల్లా పూర్తి చేసి, రాత్రి 10 గంటల నుంచి దశలవారీగా పైప్‌లైన్ ఛార్జింగ్ చేపట్టనున్నారు. తద్వారా ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల వరకు తాగునీటి సరఫరా క్రమంగా పునరుద్ధరించే అవకాశం ఉందని జలమండలి తెలిపింది.




## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**వన్ వార్డ్ ఎవ్రీ డే' సమీక్ష సమావేశంలో డిసి చాముండేశ్వరి, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగూడ డివిజన్ పరిధిలోని శంషిగూడ వార్డు కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన 'వన్ వార్డ్ ఎవ్రీ డే' సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, శంషిగూడ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో ఉన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి, డి.సి చాముండేశ్వరి తో సిఎంసీ పలు విభాగాల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సిఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినదని అన్నారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని అభివృద్ధి పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు. పరిసల పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేస్తూ కాలనీలలో రోడ్లమీద గానీ, నాలాల్లో గానీ చెత్త వేయకుండా సిఎంసీ అధికారులు, కాలనీ అసోసియేషన్ వారు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్య పల్లి గ్రామ సర్పంచ్ ను పరామర్శించిన-పూడూరి మల్లేశం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి,పెద్దపల్లి అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం):**



గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామ సర్పంచ్ మల్యాల వినయ్ సాగర్ ఆత్మహత్యకు పాల్పడగాకరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పోందుతున్నా అతనిని పరామర్శించిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి మల్లేశం పరామర్శించారు. ఈ సందర్భంగా పూడూరి మల్లేశం మాట్లాడుతూ మాదిగ జాతికి చెందిన సర్పంచుని మనోవేదనకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైనవారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.పూడూరి మల్లేశం వెంట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణికుంట, అశోక్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లింగంపల్లి రవి, సీపెల్లి మధు, చిలుముల అనిల్ కుమార్ ,ఉన్నారు



## భూగర్భ డ్రైనేజీ, కలుషిత మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించండి

**వాటర్ బోర్డ్ డీజీఎమ్ త్రినాథరావు కి వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం 4 వ ఫేస్ కాలనీలోని ఎల్.ఐ.జి ఫ్లాట్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు, కలుషిత మంచినీటి సమస్యల పరిష్కారం నిమిత్తం, సోమవారం వాటర్ బోర్డ్ డీజీఎమ్ త్రినాథరావు కి బాధితుల తరపున జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర అడ్వకేట్ వినతి పత్రం అందజేశారు. వెంటనే త్రినాధ రావు స్పందించి వారి యొక్క సిబ్బందిని సమస్య ఉన్న ప్రాంతానికి పంపించి సమస్య పరిశీలించి, సమస్యలను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. మన కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరం అని జనసేన నాయకులు అన్నారు

## అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏ ఎస్ ఎం ఈ) ఇండియా

# తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్ హైదరాబాద్‌లో ప్రారంభం

**గోల్కొండ, అక్టోబరు 5 (ప్రభాత ఉదయం) :**

ది అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏ ఎస్ ఎం ఈ) ఇండియా తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్ హైదరాబాద్‌లోని లెమన్ ట్రీ ప్రీమియర్‌లో అధికారికంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ సహకారం, వృత్తిపరమైన అభివృద్ధి, సాంకేతిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఇది ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది. ఈ ప్రొఫెషనల్ సెక్షన్ ప్రారంభోత్సవానికి ఇంజనీరింగ్ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నాయకులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థి సభ్యులు హాజరయ్యారు. విస్తృత ఇంజనీరింగ్ సమాజంలో మార్పు, ఆవిష్కరణ, నెట్‌వర్కింగ్ మరియు సహకారాన్ని ప్రోత్సహించడమే దీని ఉద్దేశ్యం. టెక్ మహీంద్రా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్, హ్యుందాయ్ మోటార్, హనీ వెల్ ఏరోస్పేస్, సిమెన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాద్ బిట్స్ పిలానీ క్యాంపస్, ఐ ఐ టీ ఖరగ్ పూర్, యూనివర్సిటి ఆఫ్ హైద్రాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ, ఎన్ ఐ టీ వరంగల్, ఎం జీ ఐ టీ, వాసవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, వీఎన్ ఆర్, వీజె ఐఈటీ సహా తెలంగాణ మరియు భారతదేశంలోని అనేక ఇతర విద్యాసంస్థలు కూడా పాల్గొన్నాయి. ఏ ఎస్ ఎం ఈ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో లెర్నింగ్ , డెవలప్‌మెంట్, బిజినెస్ డెవలప్‌మెంట్ , ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీహరి బాలచందన్ మాట్లాడుతూ, తెలంగాణ ఇంజనీరింగ్, ఆవిష్కరణ, అధునాతన పరిశ్రమలకు ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. సహకారం, శ్రామిక శక్తి సన్నద్ధత, అభ్యాసం, నాయకత్వం మరియు పరిశ్రమ భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో ఈ కొత్త ప్రొఫెషనల్ సెక్షన్ పాత్రను ఆయన హైలైట్ చేశారు. ఈ ప్రారంభం తెలంగాణలో ఏ ఎస్ ఎం ఈ కు ఒక కొత్త అధ్యాయాన్ని






ఏఎస్ఎంఈ తెలంగాణ సెక్షన్ లీడర్ షిప్ టీమ్ సభ్యులు

సూచిస్తుంది. సభ్యత్వం, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్, నాయకత్వ అభివృద్ధి మరియు పరిశ్రమ భాగస్వామ్యానికి ఇది ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏ ఎస్ ఎం ఈ తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్ నాయకత్వ బృందాన్ని ప్రకటించారు:

**వివరాలు :**

డాక్టర్ పి. వి. ఎస్. సుభాషిణి --- ఛైర్
కిరణ్ జడేదియ నథాల్ --- వైస్ ఛైర్
డాక్టర్ గాయత్రీ మర్రివాడ --- సెక్రటరీ
డాక్టర్ డొమెటి కె. రావు --- ట్రెజరర్

డాక్టర్ పి. వి. ఎస్. సుభాషిణి వ్యాఖ్య

ఏ ఎస్ ఎం ఈ తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్ ప్రారంభానికి సాక్షిగా నిలవడం, ఏ ఎస్ ఎం ఈ ప్రొఫెషనల్ సెక్షన్‌కు మొట్టమొదటి మహిళా ఛైర్‌గా సేవ చేసే అవకాశం పొందడం నాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది; ఇది సమాజానికి ఒక అరుదైన మైలురాయి.

ఏ ఎస్ ఎం ఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్ (డబ్ల్యూఐఈ) ఇన్‌స్పైర్ గ్రూప్‌తో అనుబంధం నుండి ఏ ఎస్ ఎం ఈ వీ సీ ఈ స్టూడెంట్ సెక్షన్ అడ్వైజర్‌గా సేవ చేయడం వరకు, ఇప్పుడు ఈ బాధ్యతను చేపట్టడం వరకు నా ప్రయాణం నిజంగా సుసంపన్నంగా సాగింది.

వృత్తిపరమైన సంస్థలు, సాంకేతిక కార్యక్రమాలు మరియు పోటీలలో చురుకుగా పాల్గొనడం వల్ల విద్యార్థులు మరియు అధ్యాపకులు తరగతి గది వెలుపల నేర్చుకోవడానికి, పరిశ్రమతో మమేకం కావడానికి, వృత్తి యొక్క మారుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి అవకాశాలు పొందుతారని నేను గట్టిగా నమ్ముతున్నాను.

తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్ ప్రజలను, ఆలోచనలను, అవకాశాలను కలిపే బలమైన వేదికగా మారి, ఇంజనీరింగ్ సమాజ అభివృద్ధికి అరుదైన దోహదంగా నిలవాలని ఆశిస్తున్నాను."

--- డాక్టర్ పి. వి. ఎస్. సుభాషిణి, ఛైర్, ఏ ఎస్ ఎం ఈ తెలంగాణ ప్రొఫెషనల్ సెక్షన్

ఆవిష్కరణ, సహకారం మరియు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా సామాజిక మరియు అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడంలో ఇంజనీరింగ్ పాత్ర పెరుగుతున్న విషయాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేసింది.

భారతదేశంలో ఏ ఎస్ ఎం ఈ ప్రొఫెషనల్ సెక్షన్ల గురించిభారతదేశంలో ఏ ఎస్ ఎం ఈ ప్రొఫెషనల్ సభ్యుల నెట్‌వర్క్‌లో 10 కంటే ఎక్కువ ప్రాంతీయ ప్రొఫెషనల్ సెక్షన్లు, ఊమెన్ ఇన్ ఇంజనీరింగ్ ఇన్‌స్పైర్ గ్రూప్‌లు ఉన్నాయి.

ఈ సమూహాలు సాంకేతిక జ్ఞాన భాగస్వామ్యం, వృత్తిపరమైన అభివృద్ధి, నెట్‌వర్కింగ్, నాయకత్వం మరియు పరిశ్రమ భాగస్వామ్యానికి వేదికలను అందిస్తాయి.



## ఉపాధితో పాటు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారిలో అక్షరాస్యతను పెంపొందించేందుకు సమన్వయంతో కృషి చేయాలని సంబంధిత అధికారులను డీడీఏఈ, రంగారెడ్డి అనిత ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం సోమవారం ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలోని డ్వాక్రా భవనంలో రిసైట్ ఫెమినా మహిళా సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యూట్ బ్యాగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మహిళలకు అందిస్తున్న శిక్షణ, ఉపాధి అవకాశాలు, శిక్షణ ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు కలుగుతున్న ప్రయోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగ సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించారు. హాజీపల్లి గ్రామాన్ని 100 శాతం అక్షరాస్యత సాధించిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యంగా మహిళలు తమ కుటుంబ సభ్యులతో పాటు నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యత కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో శ్రీకాంత్‌ను కలిసి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సిబ్బంది సహకారం అందించాలని కోరారు. గ్రామస్థాయిలో అక్షరాస్యత కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ, అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా డిఆర్డిఓ -సెర్ప్ ఏపీఎం కు 3 నుంచి 5 ఉచిత కుట్టు మరియు జర్దోసీ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల సేకరణ చేపట్టాలని సూచించారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను మరింత విస్తరించాలని తెలిపారు. డి ఆర్ డి ఓ -రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా గ్రామీణ ప్రాంతం లోని యువతీ యువకులకు వారి వారి గ్రామాలలో నే ఉదయం , మధ్యాహ్నం టీ లతో పాటుగా మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కూడ వారే ఇస్తారు అనియు శిక్షణ అనంతరం ఎస్ హెచ్ జి మహిళలకు శ్రీనిధి బ్యాంకు ద్వారా లోన్ సౌకర్యం కు మార్గదర్శకత్వం చేసి వ్యాపారాభివృద్ధికి మార్గదర్శ కత్వం వహిస్తారు అని తెలియచేసారు ఆసక్తి వున్న వారు సదరు మండల మహిళా సమాఖ్య లోని ఏపిఎం లకు వారి ఆధార్ కార్డు ఉ వైట్ రేషన్ కార్డు కాపీలకు జత చేసి సమర్పించవలెను అనియు తెలియ చేశారు. ఉచిత శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సహకారంతో ఉల్లాస్ బోధనా తరగతులను పునఃప్రారంభించి, ఉపాధి--అక్షరాస్యత కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతతో పాటు విద్యా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫెమినా మహిళా సేవ సమితి స్థాపకురాలు , అలియా మాట్లాడుతూ ఈ ఉపాధి ద్వారా మహిళలు వారి జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవచ్చును అనియు తద్వారా సమాజభివృద్ధి జరుగు ననీయు తెలియ చేశారు



రేషన్ కార్డ్ దారులకు స్మార్ట్ కార్డు అందజేస్తున్న సివిల్ సప్లైస్ అధికారులు, స్థానిక నాయకులు

## రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డ్ అందజేస్తాం: సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ మహేశ్వర్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డు ప్రభుత్వం అందజేస్తుందని పౌరసరఫరాల శాఖ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ తెలిపారు. సోమవారం అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని హైదర్గూడా డివిజన్ లో గల వివిధ షాపులలో ఉన్న రేషన్ కార్డు దారులకు స్మార్ట్ కార్డు పంపిణీ స్థానిక డీలర్లు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మహేష్ వర్క్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం అందజేస్తున్న రేషన్ ను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులలో ఏదైనా తప్పిదాలు ఉంటే వాటిని సరిచేసుకోవచ్చు అన్నారు. రాజేంద్రనగర్ మండలంలోని 58 రేషన్ షాప్ ల పరిధిలో గల 63,246 స్మార్ట్ కార్డులను డీలర్ల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎం కొమురయ్య, మాజీ కౌన్సిలర్, రేషన్ డీలర్ సోమారం రవీందర్, కార్డుల ఇంచార్జ్ అధికారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు: జేఎండీ మయాంక్ మిట్టల్

**ఎంసీసీ ఫిర్యాదులను నిశితంగా పర్యవేక్షించాలి**

**అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలి**

**కలుషిత నీటి సమస్యల పరిష్కారానికి రోబోటిక్ యంత్రాలను వినియోగించాలి**

**డ్యాష్‌బోర్డుల ద్వారా రెవెన్యూ వసూళ్ల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ**

**హైదరాబాద్, అక్టోబర్ 5(ప్రభాత ఉదయం)**

జలమండలి పరిధిలో నమోదవుతున్న ఎంసీసీ ఫిర్యాదుల పరిష్కారం, కలుషిత నీటి సమస్యల నివారణ, రెవెన్యూ వసూళ్ల పురోగతిపై జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సోమవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా పనితీరును సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎంసీసీలో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిశితంగా పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిశీలించి సత్వర పరిష్కారం చేపట్టాలని ఆదేశించారు. తరచూ ఫిర్యాదులు నమోదయ్యే ప్రాంతాల్లో మూలకారణాలను గుర్తించి, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా కలుషిత నీటి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట రోబోటిక్ యంత్రాలను వినియోగించి సమస్య మూలాన్ని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. డీజీఎంలు, మేనేజర్లు క్షేత్రస్థాయిలో ఉండి ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం డ్యాష్‌బోర్డుల ఆధారంగా రెవెన్యూ వసూళ్ల పనితీరును విభాగాల వారీగా సమీక్షించారు. డీజీఎంలు, మేనేజర్లు తమ పరిధిలో వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు చర్యలు చేపట్టాలని జేఎండీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సైబరాబాద్ ఈడీ సంతోష్, మల్కాజిగిరి ఈడీ పంకజ, డైరెక్టర్లు ప్రభు, కిరణ్ కుమార్, నారాయణతో పాటు సంబంధిత సీజీఎంలు, జీఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ బిల్ అప్‌డేట్ పేరుతో వచ్చే అనుమానాస్పద సందేశాలపై అప్రమత్తంగా ఉండాలి: జలమండలి

**మీడియాలో వచ్చిన సైబర్ మోసాల కథనాల నేపథ్యంలో వినియోగదారులకు సూచనలు**

**గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులు, ఏ పి కె ఫైల్స్‌ను తెరవొద్దు**

**ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా లేదా కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు**

**అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే బ్యాంకు, సైబర్ క్రైమ్ అధికారులను సంప్రదించాలి**

**హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

వాటర్ బిల్ అప్‌డేట్, బిల్లు బకాయి, కనెక్షన్ తొలగింపు తదితర పేర్లతో వినియోగదారులను సంప్రదించి సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఘటనలకు సంబంధించి మీడియాలో వస్తున్న కథనాల నేపథ్యంలో జలమండలి వినియోగదారులకు పలు సూచనలు చేసింది. గుర్తుతెలియని వ్యక్తులు జలమండలి పేరు లేదా వాటర్ బిల్ అప్‌డేట్ పేరుతో ఫోన్ కాల్స్, ఎస్ఎమ్ఎస్ , వాట్సాప్ సందేశాలు పంపి, లింకులు లేదా ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయాలని కోరితే స్పందించవద్దని సూచించింది. అలాగే మొబైల్‌లో ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేయాలని, స్క్రీన్ షేరింగ్ లేదా రిమోట్ యాక్సెస్ ఇవ్వాలని కోరినా అనుమతించవద్దని తెలిపింది. ఇటువంటి సందర్భాల్లో ఓటీపీ, యూపీఐ పిన్ నంబర్, డెబిట్/క్రెడిట్ కార్డు నంబర్, సీవీవీ, పాస్ వర్డ్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించరాదని జలమండలి స్పష్టం చేసింది. నీటి బిల్లుల చెల్లింపు, బిల్లు వివరాల పరిశీలనకు జలమండలి అధికారికంగా అందుబాటులో ఉంచిన మార్గాలను మాత్రమే వినియోగించాలని సూచించింది. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ జరిగినట్లు గుర్తించిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి ఖాతా/కార్డుకు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించింది. అనంతరం సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేసి, సంబంధిత ఎస్ఎమ్ఎస్ లు, ఫోన్ నంబర్లు, లింకులు, లావాదేవీ వివరాలు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని పేర్కొంది. ఇలాంటి ఘటనలపై సంబంధిత దర్యాప్తు సంస్థలు విచారణ చేపడతాయని, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని తెలిపింది. వాటర్ బిల్ పేరుతో వచ్చే ప్రతి సందేశాన్ని అధికారికమైనదిగా భావించకుండా, దాని ప్రామాణికతను నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని జలమండలి వినియోగదారులకు విజ్ఞప్తి చేసింది.

**జలమండలి విజ్ఞప్తి:**

అనుమానాస్పద లింక్‌ను క్లిక్ చేయొద్దనీ.. ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చెయ్యవద్దని.. ఓటీపీ.. పిన్.. సీవీవీ చెప్పకూడదని.. అలాగే వాటర్ బిల్‌కు సంబంధించిన ఎస్ఎమ్ఎస్/ మెసేజ్ లు, అనుమానంగా ఉంటే ముందుగా అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించుకోవాలని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.

## ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదు చేయని 68 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**



రంగారెడ్డి జిల్లాలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు నమోదును పర్యవేక్షిస్తున్న ఎఫ్ఆర్ఎస్ విధానంలో గత నెల రోజులుగా హాజరు నమోదు చేయని 68 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఎస్. వెంకటేశ్వర్లు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ, గత నెల రోజులుగా హాజరు నమోదు చేయని ఉపాధ్యాయుల వివరాలను విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. హాజరు నమోదులో నిర్లక్ష్యం వహించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే ప్రక్రియలో భాగంగా షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఈఓ తెలిపారు. గత నెల రోజులుగా ఎఫ్ఆర్ఎస్‌లో హాజరు ఎందుకు నమోదు చేయలేకపోయారో, అందుకు గల కారణాలను వివరిస్తూ సంబంధిత ఉపాధ్యాయులు షోకాజ్ నోటీసులకు సమాధానం సమర్పించాలని డీఈఓ ఆదేశించారు. సమర్పించే వివరణలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదును ఆధారంగా చేసుకుని ఉపాధ్యాయుల జీతాల విడుదల చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా ట్రెజరీ అధికారి ను ఆదేశించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, హాజరు నమోదును మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రక్రియ, విద్యార్థుల అభ్యసన స్థాయిలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని డీఈఓ స్పష్టం చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదులో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు విధులకు సమయానికి హాజరై, తప్పనిసరిగా ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరు నమోదు చేయాలని డీఈఓ ఎస్. వెంకటేశ్వర్లు సూచించారు. పాఠశాలల్లో క్రమశిక్షణ, సమయపాలన, బోధనా నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు లేకుండా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రభాత ఉదయం)**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి సమావేశాలకు సంబంధిత మండల, డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, సాధ్యమైనంత వరకు స్థానిక స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేలా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డివిజనల్ ప్రజావాణి సమావేశాల్లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి-25 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి-40 దరఖాస్తులు, మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్రా రెడ్డి, స్టేట్ ప్రజావాణి కో ఆర్డినేటర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608